# భారత్-చైనా కార్ప్స్ కమాండర్ స్థాయి 19వ రౌండ్ సమావేశం సంయుక్త పత్రికా ప్రకటన

15 ఆగష్టు 2023

2023 ఆగస్టు 13-14 తేదీలలో భారతదేశం వైపు చుషుల్-మోల్డో సరిహద్దు సమావేశ ప్రదేశంలో 19 వ రౌండ్ ఇండియా- చైనా కార్ప్స్ కమాండర్ స్థాయి సమావేశం జరిగింది.

పశ్చిమ సెక్టార్ లోని LAC వెంబడి మిగిలిన సమస్యల పరిష్కారంపై ఇరు పక్షాలు సానుకూల, నిర్మాణాత్మక, లోతైన చర్చలు జరిపాయి. నాయకత్వం అందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, వారు బహిరంగంగా మరియు ముందుచూపుతో అభిప్రాయాలను పంచుకున్నారు.

మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని, సైనిక, దౌత్య మార్గాల ద్వారా చర్చలు, సంప్రదింపుల వేగాన్ని కొనసాగించాలని వారు అంగీకరించారు. ఈలోగా సరిహద్దు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో శాంతిని నెలకొల్పేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూ ఢిల్లీ**
**15 ఆగష్టు 2023**